
బహదూర్‌పల్లి దుండిగల్ మున్సిపల్ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు


అయోధ్యనగర్‌లో సీతారాముల విగ్రహాలను కల్యాణ మండపానికి తీసుకువస్తున్న బస్తీ పెద్దలు


పూజల్లో బీజేపీ నేత మల్లారెడ్డి


భౌరంపేట్‌లో జరిగిన కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్‌కేవీ కార్మిక నేత ముద్దాపురం మదన్‌గౌడ్




కల్యాణ మహోత్సవంలో మాజీ కార్పొరేటర్ గౌరీష్


జీడిమెట్ల డివిజన్ న్యూవివేకానందనగర్‌లోని దత్త మందిరంలో అన్నదానం


వెన్నలగడ్డలో సీతారాముల కల్యాణంలో భక్తులు..




శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ శంభీపూర్‌రాజు

# కల్యాణ వైభోగమే

శ్రీరాముడిని హిందువులు తమ ఆరాధ్య దైవంగా కొలుస్తారు. గురువారం శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు పానకం, వడపప్పు ప్రసాదంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయాలు కమిటీల సభ్యులు శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం నుంచే పలు ప్రాంతాల్లో రాం నవమి శోభాయాత్ర ప్రారంభమయ్యింది. సాయంత్రం వీధుల్లో శ్రీసీతారామచంద్రస్వామి ఊరేగింపు కనులపండువగా నిర్వహించారు. – కుత్బుల్లాపూర్

## వేడుకగా శ్రీరామ నవమి

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- భక్తిశ్రద్ధలతో పూజలు


నిజాంపేట్‌లో జరిగిన కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, బీఆర్ఎస్ నేత కొలన్ శ్రీనివాస్‌రెడ్డి


సీతాముల విగ్రహాలపై అక్షింతలు వేస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్


మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, కవిత


బాచుపల్లిలో కార్పొరేటర్ ఆగం పాండు దంపతులు


అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భరతసింహారెడ్డి


సీతారామాంజనేయస్వామి ఆలయంలో..




## క్లుప్తంగా

### పాత భవనానికి మరమ్మతులు.. కూలిన ఇల్లు

పక్కింట్లో ఉండే ఓ మహిళకు గాయాలు

**జీడిమెట్ల:** పాత ఇల్లుకు మరమ్మతులు నిర్వహిస్తుండగా ఇల్లు కూలడంతో పక్కింట్లో ఉండే ఓ మహిళకు గాయాలయ్యాయి. ఈ సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని చెరుకుపల్లి కాలనీలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. కాలనీకి చెందిన వెంకటరామ్‌రెడ్డికి ఓ పాత ఇల్లు ఉంది అప్పట్లో దానిని పిల్లర్లు లేకుండానే నిర్మించారు. సదరు భవనాన్ని శివకుమార్ అనే వ్యక్తి కొనుగోలు చేశాడు. వారం రోజుల నుంచి సదరు భవనానికి శివకుమార్ మరమ్మతులు చేయిస్తున్నాడు.

◆ గురువారం సాయంత్రం భవనానికి మరమ్మతులు నిర్వహిస్తుండగా గోడలకు పగుళ్లు రావడాన్ని కార్మికులు గుర్తించి వారు బయటకు పరుగులు తీశారు. నిమిషాల వ్యవధిలోనే భవనం ఒక్కసారిగా పెద్ద శబ్దంతో కూలిపోయింది. దీంతో పక్కనే ఉన్న ఇంటి ప్రహరీ కూలిపోయింది. ఈ ఘటనలో పక్కింట్లో ఉండే సోని(40)అనే మహిళ కాలికి తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. సదరు మహిళను వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఓ ఆస్పత్రికి తరలించారు. ముందుగానే ప్రమాదాన్ని గ్రహించిన కూలీలు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

**నిజాంపేట్:** ప్రగతినగర్‌లోని నారాయణ ఒలింపియాడ్ పాఠశాల మొదటి వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్థోపెడిక్స్ నిపుణులు కె.కృష్ణచైతన్య, పాఠశాల డీజీఎం గోపాల్‌రెడ్డి, ఏజీఎం వైజంతి ముఖ్యఅతిథులుగా హాజరై జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు యమున వార్షిక ప్రణాళికను చదివి వినిపించారు.భవిష్యత్‌లో విద్యార్థుల ఉన్నతికి తీసుకోనున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన దశావతారాలు, బతుకమ్మ పాటలు, బంతిపూల జానకి, సంస్కృతిక నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


వార్షికోత్సవంలో ఆర్థఅర్థోపెడిక్స్ నిపుణులు కె.కృష్ణచైతన్య, డీజీఎం గోపాల్‌రెడ్డి,ఏజీఎం వైజంతి

## బిహార్ బీజేపీ ఎంపీపై చర్యలు తీసుకోవాలి

**ఉస్మానియా యూనివర్సిటీ:** కాంగ్రెస్ అధినేతలు సోనియా, రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసి బిహార్ బీజేపీ ఎంపీ సంజయ్ జైస్వల్‌పై ఓయూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చరణ్ కౌశిక్ ఆధ్వర్యంలో కాలేరు జై.నవీన్, మదర్‌వలీ ఓయూ సీఐ రమేషనాయక్‌కు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. విదేశీ మహిళ సోనియాగాంధీకి జన్మించిన రాహుల్‌గాంధీ ఎప్పుడు దేశభక్తుడు కాలేడని అవమానపరిచేల వ్యాఖ్యానించడం దారుణమన్నారు. బాధ్యత గల ఎంపీ హోదాలో ఉండి ఇలాంటి దుర్మార్గమైన అనుచిత వ్యాఖ్యలు చేసిన సంజయ్ జైస్వల్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.


ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను తొలగించి పరీక్షలు నిర్వహించాలి

**ఉస్మానియా యూనివర్సిటీ:** టీఎస్‌పీఎస్సీ రద్దు చేసి చైర్మన్, సభ్యులను తొలగించి కొత్త వారిని నియమించిన తర్వాతే ఉద్యోగాల రాత పరీక్షలు చేపట్టాలని ఓయూ విద్యార్థి జేఏసీ అధ్యక్షులు భైరు నాగరాజుగౌడ్ డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ, పరీక్షలు రద్దుతో 30 లక్షల మంది నిరుద్యోగులు నష్టపోయారన్నారు. అందుకు కారణమైన టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని కొనసాగించడం దారుణమని, బోర్డును పూర్తి ప్రక్షాళన చేపట్టిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలని లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు



**సనత్‌నగర్:** టమాటా.15, నల్లవంకాయ 23, పొడుగు వంకాయ 18, బెండకాయ 45, పచ్చిమిర్చి 40, బజ్జీ మిర్చి 28, క్యాప్సికమ్ 45, పచ్చకాకర 38, పందిరి బీర 45, క్యాబేజీ 11, క్యారెట్ 15, దొండ 35, గుండుబీన్స్ 65, గింజ చిక్కుడు 55, గోకరకాయ 45, కీర 13, దోసకాయ 28, బీట్‌రూట్ 15, ఉల్లిగడ్డ 145 ఆలుగడ్డ 18, చామగడ్డ 55, మొరంగడ్డ 15, కందగడ్డ 35, సొరకాయ 11, పొట్లకాయ 13, అరటికాయ 10, మునగకాయ 4–6, ముల్లంగి 3–5. ఈ ధరలు శుక్రవారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

## ప్రజలకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటాం


ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్‌ను సత్కరిస్తున్న వసతి నవ్య అపార్ట్‌మెంట్ వాసులు

**రంగారెడ్డినగర్:** ప్రజలకు ఏ కష్టమొచ్చినా తాను అండగా ఉండి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ మారుతినగర్‌లోని వసతి నవ్య అపార్ట్‌మెంట్స్ వాసులు ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యేతో పాటు స్థానిక కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ వాసులు బిల్డర్ తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. 190 ఫ్లాట్లను విక్రయించిన బిల్డర్ పదేళ్లు గడుస్తున్నా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పేర్కొన్నారు. రోడ్డు వ్యవహారం కోర్టులో ఉన్నందున ఎన్‌ఓసీ రాకపోవడంతో మంజీర నీటి సౌకర్యంలేక కష్టాలు పడుతున్నామన్నారు. తమ సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన వివేకానంద్ మాట్లాడుతూ... జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి ఎన్‌ఓసీ ఇప్పించడంతో పాటు మంజీర నీటి కనెక్షన్లు వచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రవీణ్‌రెడ్డి, సంక్షేమ సంఘం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంత్యోత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

**సుభాష్‌నగర్:** మహనీయులు కొన్ని వర్గాలకు చెందిన నాయకులు కారని, దేశ ప్రజలందరికి నాయకులని మహా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగరావు మాదిగ అన్నారు. ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్‌రామ్, 11న మహాత్మ జ్యోతిరావు పూలే, 14న భారతరత్న బీఆర్ అంబేడ్కర్‌ల జయంతులు ఉన్నాయన్నారు.ఆ మహనీయుల జయంతోత్సవాలను నిర్వహించాలని మహా ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా కమిటీ నిర్ణయించిందన్నారు. ఆదివారం సూరారంలోని మహా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నర్సింగరావు మాట్లాడారు. జోతిరావ్‌పూలే చూపించిన బాటలో నడిచిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేడ్కర్ అని, అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని పార్లమెంట్ పోరాటం ద్వారా అమలుపరిచిన మహనీయుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని అన్నారు. దేశ ప్రజలకు రెండు కళ్లవంటి మహనీయుల జయంతోత్సవాలను అన్ని వర్గాలు, కులాలకు అతీతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని నివాళులర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహా ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ముత్యపాగ శ్రీశైలం మాదిగ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మహా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు నర్సింగరావుమాదిగ

## విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలి

**జీడిమెట్ల:** తల్లిదండ్రుల ఆశయ సాధనకు విద్యార్థులు కష్టపడి చదవాలని వివేకానంద విద్యా మందిర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మండల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. హెచ్ఎం మాట్లాడుతూ... ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు చదివితే సులభంగా మంచి మార్కులు సాధించవచ్చని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష సామగ్రిని బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్మశానవాటిక ఆవరణలో అపరిశుభ్రత

**రంగారెడ్డినగర్:** లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన శ్మశాన వాటిక ఆవరణ అపరిశుభ్రతకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. వివరాల్లోకి వెళితే రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి విజయ్‌నగర్ కాలనీలో రూ.70 లక్షలు వెచ్చించి ఎస్సీ శ్మశానవాటికను అభివృద్ధి పరిచారు. అందులో భాగంగా డ్రైనేజీ లైన్ ఏర్పాటుతో పాటు స్నానపు గదలు వంటివి నిర్మించారు. ఇంత వరకు బాగానే ఉంది.. కాని చుట్టు పక్కల ఇళ్లవాసులు శ్మశానవాటిక ఆవరణలో చెత్తాచెదారాలను వేస్తుండటంతో వ్యర్థాలకు డంపింగ్ కేంద్రంగా మారింది. శ్మశానవాటిక ప్రవేశ ద్వారం మొదలుకుని చెత్త ఉండటంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. అంతే కాకుండా శ్మశానవాటిక ఆవరణలో ఉన్న డ్రైనేజీ నాలా పూర్తిగా వ్యర్థాలతో పూడుకుపోయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి శ్మశానవాటిక ఆవరణలో వ్యర్థాలు పారబోయకుండా చర్యలు తీసుకుని స్వచ్ఛతను పాటించాలని స్థానికులు కోరుతున్నారు.


విజయ్‌నగర్‌కాలనీలోని చెత్తాచెదారంతో నిండిపోయిన ఎస్సీ శ్మశానవాటిక ఆవరణ